Registered : RN 1156 / 57

No. PMG / VJ / 9 - 8 / 03

## నేరమా

5వ పేజీ తారువ

ఈ తతంగమంతా చూసిన జవహర్ భారతి యాజమాన్యం స్పష్టంగా చూసింది. నల్లజెండా ఎగురవేసి ఆగస్టు15ను బహిష్కరించిన వారిని వదిలేసి, జాతీయ పతాకాన్ని అనుమతి లేకుండా ఎగురవేసి, తద్వారా కళాశాల ఆవరణలో ఉద్రిక్తతలకు దారితీశారు కాబట్టి వివరణ యివ్వాలని ఎబివిపి విద్యార్థులకు షోకాజు నోటీసులు అందచేసింది. ఈ కాలేజీ నక్సలైట్లకు పుట్టిల్లు అనే నానుడిని ఈ సంఘటనతో మరోసారి రుజువు చేసుకున్నారు.

## కిడ్నాపింగ్ కేసులో న్యాయవాది

పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో బుచ్చికి చెందిన తెలుగు దేశం నాయకుడు, ప్రముఖ న్యాయవాది అయిన యేడిద రవిపై కేసు నమోదైంది. ఈ మేరకు బాలిక తండ్రి పోలీసులకు యిచ్చిన ఫిర్యాదులో దగదర్తి మండలం ప్యాడిసన్ పేటకు చెందిన స్వర్ణా చిట్టిబాబు పెద్ద కుమార్తె స్వర్ణా సుమతి బుచ్చిలోని ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుండేది. స్వర్ణా బాబుకి, యేడిద రవికి గతంలో రాజకీయ కక్షలు ఉండేవి. వీటిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో చదువుతున్న సుమతిని ఈ నెల 13తేది నెల్లూరులోని మీ అత్తకు బాగాలేదంటూ నంబూరు చెన్ని, యేడిద రవిలు కిడ్నాప్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కిడ్నాప్ చేయబడిన బాలికను నెల్లూరులో రవి తన అనుచరుల వద్ద ఉంచగా వారు చిత్ర హింసలు పెట్టినట్లు, దీంతో ఆ బాలిక తప్పించుకొని కావలికి వెళ్ళి ఆ తర్వాత తల్లి దండ్రులను చేరింది. ఈ సంఘటన 13తేది జరగగా 14తేది పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు తీవ్రతను బట్టి అప్పటికప్పుడు ఎఫ్.ఐ.ఆర్ కట్టాల్సినపోలీసులు 15తేది ఈ పని చేశారు. అదీ పనికిమాలిన సెక్షన్ 365 అక్రమ నిర్బంధం. కేసు నమోదు అయిన వెంటనే నిందుతుల్ని అరెస్టు చేశారా అంటే అదీలేదు. దీంతో ప్యాడిసన్ పేటకు చెందిన 150మంది మహిళలు కిడ్నాప్‌కు గురైన బాలిక, దగదర్తి మండల కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరు రమణయ్య నాయుడు, గోగుల వెంకయ్య, జడ్.పి.టి.సి. చిన్నమ్మ స్థానిక కాంగ్రెస్ నాయకులు పింజమూరు వెంకటేశ్వర్లు, సూరిలు, సిఐ ఆఫీసు ముందు సోమవారం ధర్నా చేశారు. యేడిద రవి అలియాస్ రవిరాజ్ అని పిలవబడే సదరు వ్యక్తి న్యాయవాదే కాకుండా అధికార పార్టీలో కీలక వ్యక్తి. ఆయన అలాగే జిల్లా తెలుగు దేశం లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి. లాయర్ రవి మైనర్ బాలికను కిడ్నాప్ చేయడం వెనుక ఉద్దేశ్యాలను పోలీసులు ఛేదిస్తే, అసలు కథ బయటకు వస్తుందని గ్రామస్తులంటున్నారు. ఎస్పీగారు స్పందించి మైనర్ బాలికకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత వుంది.

## చెన్నైనుంచి దొంగ సరకు

వారానికోసారి చెన్నై నుంచి ఆత్మకూరుకు పదిలక్షల రూపాయల దొంగ సరకు రవాణా అవుతున్నది. ఎటువంటి వే బిల్లులు లేకుండా తడ చెక్ పోస్టులో

లారీకి 20వేల రూపాయిలు లంచమిచ్చి ఊర్వశి డిటర్జెంట్ సబ్బులను ఆత్మకూరుకు తెస్తున్నారు. ఒక్కొక్క సబ్బు వెల నాలుగు రూపాయలు. ఈ సబ్బుకు డిమాండ్ వుండడంతో ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం, కలువాయి మండలాల్లో బాగా అమ్ముడవుతున్నాయి. వ్యాపారస్తులు క్యూలు కట్టి డబ్బులు చెల్లించి వీటిని తీసుకెళ్లిపోతున్నారు. వాణిజ్య పన్నుల శాఖాధికారులు మేలుకొంటే ఈ కుంభకోణాన్ని అరికట్టవచ్చు.

## సింగిల్ నంబర్లాటను పెంచిపోషిస్తున్న పోలీసు

కోవూరులోని సింగిల్ నెంబర్లాటను పోలీసులే పెంచిపోషిస్తున్నారు. దీనివల్ల గతంలో ఈ ఆటను నిర్వహిస్తున్న వారి సంఖ్య మూడు నుంచి ఇరవైకి పెరిగింది. 50వేలు పెట్టుబడిగా పెట్టుకొని పోలీసులకు వారం వారం మామూళ్లు ఇస్తూ ఈ ఆటను నడిపేస్తున్నారు. దీని వల్ల వందలాది సామాన్య కుటుంబాల జీవితాలు బుగ్గిపాలవుతున్నాయి. పత్రికల్లో వార్త వచ్చినప్పుడు ఈ ఆటతో ఎటువంటిసంబంధం లేని నలుగురిని పోలీసులు అరెస్ట్ చేయడం, ఆ తర్వాత వదిలి వేయడం పరిపాటిగా మారింది. ఐజి చంద్రశేఖర్ రెడ్డి కోవూరు పర్యటన సందర్భంగా సింగిల్ నంబర్ లాటరీ నిర్వాహకులపై దాడిచేసి పదహారు వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు రికార్డుల్లో చూపించారు. ఇదే తెగువ వారానికోసారి చూపిస్తే ఎన్నో కుటుంబాలను కాపాడిన వారవుతారు.



నెల్లూరు మండపాల వీధిలో శ్రీకృష్ణాష్టమి విశేష పూజ - నిర్వాహకుడు ఉడతా వెంకట్రావ్ యాదవ్, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, జిప ఛేర్మన్ చెంచలబాబు యాదవ్, ముంకు వెంకటేశ్వర్లు, పత్తిరవీంద్రబాబు, హరిబాబు యాదవ్!






Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.